
రేవడి

# మల్లెమొగ్గల గొడుగు

అంటరానోళ్ళ ఆత్మకథలు

ఎండ్లూరి సుధాకర




"యాందింత తాచ్చారం జేస్తున్నరు? చెర్చీకి టయిమయిండ్లా! రేయ్? యాకోబా, కంజిర దీసుకోయ్యా! మ్మేయ్ శాంతమ్మా! బిరాన బైబిలు సంకన బెట్టకరా! ఆదేరమయినా కూటానికి బోకుంటే ఎట్టరా లూకయ్యా!"

అంటా మా రూబేను సిన్నాయిన జనాల్ని అదిలిస్తా వుంటే, మా దాన సినమ్మ చినుగులు కనిపియ్యకుండా నెత్తిన కొంగు సర్దుకోని బిరబిరా చెర్చీ కాడకి పరుగుల్దీసింది.

గుడి మొదలు బెట్టినట్టుంది. నేనేమో సుంకరి మాదిరి దూరంగా నిల్చుకోనున్నా. మా బాలకోటన్న గొంతులోంచి గావాల,

"ఈ లాటిదా యేసు ప్రేమ-నన్ను దూల
వాడక తనదు జాలి జూపినదా!
యీ లాటిదా యేసు ప్రేమ" అంటూ రావూరి రంగయ్య కవి కయి గట్టిన పాట ఆనందభైరవి రాగంలో బోకమ్మంగా యినబడతా వుంది.

నేను పాట ఆలకిస్తా వుండంగా మా సరోజినత్త యనగ్గా వొచ్చి నా ఈప్మింద గుబ్బిక్కిన జరిచి,

"యాందయ్యా! గొడ్డు మాదిరి నిల్చుకోనుండవే! గుడికి రావూ?" అని యెచ్చరించింది. "ఆ దీనికేం తక్కువ లేదు గానీ, యీ గుడి మన గూడేనికి యెవ్వడొచ్చింది? యెట్టొచ్చింది? మనోల్లు కిరస్తానపోల్లు యెవ్వడైనారు? యెట్టయినారు? యేందా కత? నీకయ్యన్నీ తెలుసు గావాల్నే! నా కివ్వడు జెప్పాల అంటా మాయత్త రెట్టబట్టుకోని కుదిలిచ్చి అడిగానా.

"యాందబయో! నా రెట్ట బట్టుకున్నవే? యిడుపు జెపతా" అని సెయ్యి యిదిలిచ్చి గొట్టింది.

"యాందతో! కోడెదూడ మాదిరి చంగనాలు దీస్తుండవే? నువ్వేమన్నా వొగిసు పిల్లవా?" అనడిగినా నవతా.

"యాందిరా! నన్ను వొగిసు పిల్ల నిగాడు అంటుండవా? మెట్టుతో గొడతా! యింగా యీ రెట్టల్లో సత్త వుందిరా! నా యెనికల్లో మూవిగలెండి పోలా. మా జేజెమ్మ తొంబైయేండ్లు వొచ్చిందాకా కోతలకీ, కూలి పన్లకీ బొయ్యేది. మా యబ్బ యెనబయ్యేండ్లు వొచ్చేవరకీ గూటంతో గొట్టకుండా ముడుసులు నవిలి పిండి చేసేది. యేపనకుంటుండవో! " అంటా పురాణం దీసింది.

"అబ్బా! ముల్లకంపని కదిలిస్తిని గదా" అన్నాపోరకంట జూస్తా.

"అయితే, నా రెట్టబడతవంట్రా! నాబట్టా!" అంటా నవతా నవతానే గోముగ టిట్టింది మాయత్త.

ముంగర సరోజినత్తకి ముక్కు మీనే కోపమున్నా మనసు మాత్రం లేత తమలపాకు మాదిరుంటది.

"అతా! అతా? నేనడిగిన సంగతి జెప్పరాదూ! మనోల్లు ఎట్టా మతం బట్టిచ్చుకున్నారు? ఆ సంగతులన్నీ యిన్నదానివి, చూసిందానివి. రొవంత జెప్పత్తా!" అని బతిమిలాడుకున్న.

"అట్టయితే ఆ కుంకుడు సెట్టు కింద కూసోని మాట్టాడుకుందంపొయ్యా!" అన్నది.

ఆడ కూనున్నంక సరోజినత్త బొడ్లోంచి తిత్తి దీసి తమలపాకు దీసి తొడమీరిసింది. పండొక్కని ఎలిక మాదిరి పటిక్కిన గొరికింది. సున్నం గాయలో నుంచి నీరుసున్నం దీసి కలువుకోని ఆకొక్క మడిసి దవడకి బెట్టుకున్నది. సేతికంటిన సున్నపు మరకల్ని సెట్టుకి పూసింది. వాసాయ జూసింది.

* * * *

వొంద సమచ్చరాలు పయినే అయ్యుంటుదయ్యా! తెల్లోల్లు మన గూడేలకొచ్చి మన ముత్తాతోల్లు మొదాట దొరల్ని జూసి బెదిరి పొయ్యినారంట. తెల్లంగుండే దొరోల్లని జూసి ఈల్లు మనుసులు గాదు. దూది దెయ్యాలన్జెప్పి సిరతని జూసి జింకల గుంపు బెదిరిపొయ్యిన మాదిరి బెదిరినారంట.

అబ్బో నా సిన్నతనంలో నైతేనయ్యా! కతలు కతలుగా జెప్పకునే వోల్లు దొరల గురించి. మొదట సెన్నపట్నం వొచ్చినారంట. అన్నుంచి నెల్లూరులో చెర్చి గట్టిచ్చినారంట. ఇంగ వరసబెట్టి కావలి, ఒంగోలు, కనిగిరి, పొదిలి అట్టా అన్ని తట్టుల్లో చెర్చీలు, ఆస్టల్లు, ఆస్పత్రిలు కట్టుకుంటావొచ్చి సిన్నంగ మన కాడికొచ్చినారు.

అప్పుడు మన పరిస్తితి బోగోరంగుందయ్యా! మొన్న జెబితినే కరువు గురించి. అప్పుడు అంత లెక్కలా కరువు పొక్కోనుంది. అనుమంటి రోజుల్లో దొరలు దిగింద్రయ్యా! ఎట్ట దెలుసుకున్నరో గాని మనోల్ల కాడకి దూతల మాదిరి లగెత్తుకొచ్చినారు. వొచ్చి యాం జేసిన్రూ? గుడ్డగుడేరాలు గట్టుకోని, మన గూడేలకి అల్లంత దూరంలో వుండి మమ్మల్ని గవనిస్తావుండారు. మనోల్లు అల్లని జూసి బయపడతా వుంటే వాల్లు మనల బయపడబాకండని సైగలు జేసి మనకి నమ్మకం బుట్టించినారు. మన పిల్లోల్లని గొర్రెపిల్లల మాదిరి యెత్తుకున్నారు. వాల్ల కాడున్న గోదుమలతోటి గంజి గాసి మనకి బొచ్చెల్లోకి పోసి తాగిపిచ్చినారు. ముసిలోల్లకి బిస్కత్తులు పెట్టినారు. పాతగుడ్డలిచ్చినారు. ఇంగ సిన్నంగ మనోల్లనందరినీ పెంపుడు జంతువల మాదిరి మచ్చికజేసుకునిరి.

ఇంగ మనోల్లగ్గూడ అల్లమీన బయం పొయ్యి బత్తి బుట్టింది. మాదిగోల్లని ఆ జాతి పుట్టినాలముంచి ఏ జాతోల్లూ ముట్టుకోలా! బుజాన సెయ్యేయ్యాలా! కస్టసుకాలుయిచారించలా! రాములోరి గుల్లోకి రానియ్యలా! ఊల్లో తిరగనియ్యలా! ఎవురూ మనోల్లని దెగ్గరకి తియ్యలా!

ఈ దొరలొచ్చినాలకే మనం గూడ మనుసులమేనని మతికొచ్చింది. నిజ్జెంగ ఈల్లరుడం దీర్చుకోలేమయ్యా!

అప్పుడు మన ఏసాలు యెట్టుండేవి? బుజాల దాక జూలపాల జుట్లు, కొప్పల గివ్వలుండేయి. సెవలకి జెంపెలూ, కాల్లకి కడేలు, మెడల మీన కంటెలూ, ఎడం కాలిగ్గానీ, కుడికాలీగ్గానీ కడియాలు బెట్టుకోని తిరగేవోల్లు. మన మొగ పిల్లోల్లయితే పోతురాజుల మాదిరి వుండేవోల్లు.

దెయ్యాల మాదిరి పెరిగిన మనోల్ల జులపాల జుట్లని కత్తిరిచ్చేదానికి మంగలోల్లు రాలా! దొరలు పిలిసినా రాలా! ఇంగ దొరలే మనోల్లకి కటింగులు జేసినారు.

సదువనేది వొకటుందని గూడా మనోల్లకి దెలియలా!

అనుమంటి కాలంలో 'బ్రాకు' దొరగారు యీడకొచ్చి మనకి మతం బట్టిచ్చిండు. ఆయన బల్లెపల్లెకాడ గుడారమేసుకోని సుట్టుపక్కల గూడేలల్లో దండోరా యేసి అందర్నీ పిలిపిచ్చినాడు. దేవుడి మాటలు జెప్పిచ్చి, "కలరా రాదు, యేమీ రాదు. ప్రెబువుని నమ్ముకోండని" జెప్పి పెసంగాలు జెయ్య మొదలు బెట్టినంగ, ఇంగ మనోల్లు గూడా పార్దనలు జేయటం నేర్చుకున్నారు.

కాలవలో మునిగి దొరల సేత బాప్తీసాలు దీసుకోని పార్దనగీర్దన నేర్చుకున్నరు. మనోల్లల్లో మొదట మతం బట్టిచుకున్నది 'యెరగుంట్ల పేరయ్య' ఇంగ ఆ పెద్దాయన యేసయ్యని నమ్ముకున్నాల ఆయన సాచ్చీకంయిని మనోల్లు గూడా ప్రెబువుని నమ్ముకున్నరు. కొంతమంది ప్రెబువుని నమ్మినా ఎప్పటాల పూజలు, మొక్కులు జేస్తేనే వుండారు. ఇదంతా యిప్పటి సంగతి


రేడియో సైజు కలర్ టి.వి.



కేవలం రూ. 200/-లకే. ఆకర్షణీయమైన జపాన్ మోడల్. 10 సం.లు గ్యారంటీ. మా స్కీముద్వారా కేవలం రూ. 200/-లకే లభ్యం. పోస్టేజీ అదనం.

చేతి గడియారం ఉచితం

PADMA TRADERS (P/7)

P.O.: LAL BHIGHOR (GAYA)

గాదులే వొంద సముచ్చరాల వాటి కత.

అటువంటి కరువు రోజులు, కలరాలు మల్లా రాగూడదు వాయివా! ఆ కరువువే మవోల్లు ధాత కరవు, డొక్కల కరువు అవి తల్సుకుంటా వుంటరు.

మాయత్త ఇట్టా జెబతావుంటే మద్దెలో వేవడిగివా గదా!

"అతా దొరోల్లకి మవ తెలుగు బాస మాట్లాడమ వొచ్చేదా?"

"ఎందుకు రాదూ! సుబ్బరంగ వంతుల్లకాడకి బొయ్యి డబ్బులిచ్చి వేర్చుకున్నరు. అయితేవయ్యా వంతుల్ల కాడ వేర్సుకున్న మాటలు మవ గూడేల కాడ సెల్లుబాటు అవలా. పాపం దొరలు తెల్లమొగాలేసే వోల్లు. ఎట్టయితే వేమి? 'ఓ అమ్మా ! ఓ అయ్యా! 'మీరు రండీ', 'మీరు కూర్చోవండీ' అవి సిన్న సిన్న మాటలు తమాసగ మాట్లాడేవోల్లు. వాల్ల మాటలివి మవ తాతోల్లు వవ్వుకువే వోల్లు. అట్టట్టా మవ జేజెమ్మల, జేజివాయన్ల సొంత పేర్లు మారిపోయినయ్యి.

అంకమ్మ–ఆలీసమ్మ, మారమ్మ–మేరమ్మ, పిచ్చయ్య–పీటరు, ఎంకయ్య–యాకోబు, మాతయ్య–మాత్యూసు, ఎల్లయ్య–ఎబివేజరు, ఇట్టా పాత పేర్ల కాడ కొత్తపేర్లు బెట్టుకున్నరు."

"అతా! నాకొక్క అనుమావమొచ్చింది. మతం మారితిమి మరి మవ గతం ఎందుకు మారలా"? అవడిగివా

"వేను జెప్పాలనుకున్నది గూడా అదేవయ్యా! గొడ్డు జచ్చినా తోలు వాసన పోవట్టుగా అయ్యింది మవ కత, గుడికి రావడం పోవడం కావొస్తుంది గానీ దాని వల్ల మనకి వొరిగిందీ లేదు. జరిగిందీ లేదు. పాత కులం పొయ్యిందీ లేదు. ఇంగిలీసు సదువులు సదువుకోని మవ పేర్లు జెప్పకోని బతికి పొయ్యే వోల్లు గూడా వున్నరు. పట్నాలల్లో కూటాలు బెట్టి, పోటోలు దీసి, దొరల్ని బిలిపించి, వాల్లసుట్టూ అడక్కదినే కుక్కల మాదిరి తోకలాడిస్తా మోటరు కార్లల్లో తిరగతరే, అల్లు బాగుపడ్డరయ్యా!

ఇది యివ్వాడు గాదయ్యా! ఏల సమచ్చరాల మంచి జరగతా ఉంది. ఎందుకంటే యేసయ్యాని నమ్మినోల్లే సిలువేసిరి. మనోల్లని మవ వూరి పెద్దలే అంటరానోల్లని జేసి ఎలేసిరి. ఈ ఇందూమతం వున్నంత కాలం ఈడ అంటరానితనం వుంటదయ్యా. ముందు దాని సిలువేస్తే గాని మవ ఎలిలో మంచి బయటపడం."

ఇందువులైన పెద్ద కులపోల్లు మతం బట్టిచ్చుకున్నరే గాని కులాన్ని యిడుసుకున్నరా? యివ్వాడు యాడబట్టినా ఈల్లే గదంటయ్యా! పేరెవక రెడ్డి, చౌదరి, శాస్త్రి అని కులాలు తెలిసేటట్టు తగిలించుకుంటరు. ఇట్ట కకులాల పేర్లతో క్రయిస్తువులమని జెప్పి మీటింగులు బెట్టి గొప్పలు జెప్పకోడంలా?

ఈల్లంతా కులాన్ని వొదులుకున్నరా? వోల్ల పిల్లల్ని తక్కువ కులాల క్రయిస్తువులకిచ్చి పెల్లిల్లు జేస్తున్నరా? ఏ కులం కిరస్తానోల్లు ఆకులపోల్లనే ఎతకలాడి ఎతకలాడి పెళ్ళిల్లు జేస్తరు.

అయివా ఆల్లకున్న గవురం మనకి లేదు నాయివా! ఆల్ల చెర్చీలకి మనం బొయ్యివా మవ కులం దెలిస్తేలోవ గింజక జస్తరు. మవ మాలమాదగుల్ని దగ్గరికి రానిస్తరా! మనిల్లకొచ్చి కూడు దింటరా? యాడికి బొయ్యిందయ్య ఈ కులం గబ్బు?

ముందు కులాన్ని బట్టుకోని సిలువెయ్యాల. యిదే పెద్దసైతాను గదంటయ్యా! ఇది నస్తేగానీ యీ దేసం బాగుపడదు. కులమేంది? జాతేంది? ఈ బూమ్మిద రొండే కులాలు, రొండే జాతులు. ఆడా, మగ! దీన్ని మించి వయ్యి ఇంగేమీ లేవు.

లోకం జూసివ మా యత్త ఇట్టా బాదపడతా జెబతా వుంటే వేమా బాధతో యింటా వున్న. మా సరోజినత్త మినవరీ బడిలో అయిదు వరకే సదివింది గానీ యెంత గొప్ప సత్తెం యెరిగిన మనిసి గదా అన్పిచ్చింది వాకు.

---

◐ గత వారం 'కరువు' కథ నేపథ్యం 1876–78 మధ్య కాలం. దీన్నే 'ధాత' కరవు, 'డొక్కల' కరువు అనే వోల్లు. దాదాపు మూడు లక్షల మందికి పైగా ఆకలి చావులకు గురైనారు.

◐ 1880–90 ప్రాంతాల్లో 'కవిగిరి' చుట్టు పక్కలా వున్న మా గూడేల్లో 'బ్రాకు' దొర ఆధ్వర్యంలో క్రైస్తవ మత ప్రచారం జరిగింది.

---

## స్పందన

### వీజీనా, ఒర్జినలా

27.12.96వ తేదీ సంచిక లోని సొదాగారి లేఖ 'అంటరానోళ్ళ లాంగ్వేజి అంత వీజీనా సుధాకరా' వదివాక ఈ లేఖ రాయాలనిపించింది.

ఏ రకమైన రచనైనా గానీండి, అది దళిత వాదం గానీ, స్త్రీ వాదం గానీ, అభ్యుదయ వాదం గానీ, లేదా విప్లవ సాహిత్యం గానీ, రచనను చదివే పాఠకుడు ముందుగా ఆ రచనకు సహృదయుడు కావాలి అనేది భారతీయ అలంకారికుల అభిప్రాయం. ఒక రచనలోని భాష బాగుండలేదనో, లేదా కావలసినంత రిథమ్ లేదనో లేక మనసును ఆకట్టుకోలేదనో అభిప్రాయం లేదా విమర్శ సహృదయతతో చేయాలి. సహృదయత లేకుంటే విమర్శకుని అనుభూతిలోనే సమగ్రత లోపిస్తుంది. సహృదయత అనేది విమర్శకునిలో వుంటే అల్పమైన అంశాలను ఆధారంగా చేసుకుని విమర్శించకుండా రచనలోని మహా విషయాలను పాఠకులకు విశదం చేస్తాడు.

అంటరానోళ్ళ ఆత్మకథలను రాస్తున్న సుధాకర్‌గారు చాలా చక్కగానే రాస్తున్నారు. ఈ భాష వినాలనుకుంటే ఒక్కసారి పట్టణాల్ని వదిలి పల్లెల్లోకి వెళ్ళి దళితులతో కొంతకాలం సహజీవనం చేయండి. అప్పుడు అర్థమవుతుంది సుధాకర్‌గారు రాసేది "వీజీ భాషో, ఒర్జినల్ భాషో" అంతెందుకు పట్నాల్లోనే దూరంగా వుండే ఇద్దరు మంచి దళిత మిత్రులు చాలా కాలం తర్వాత కలుసుకున్నప్పుడు ఉత్సాహంగా మనసువిప్పి మాట్లాడుకునే భాష ఒకసారి వినడానికి ప్రయత్నించండి. మీకే తెలుస్తుంది. అది వీజీనో ఒర్జినలో.

సృజనాత్మక రచనలు చేయాలనిపించి చేయలేని విమర్శకుడు ఈ రకమైన విమర్శ చేస్తాడంటాడు ఇలియట్. విమర్శలో సమతౌల్యం, భావావేశ రాహిత్యం, బౌద్ధికత అనేవి వుండాలి. ఇవి లోపిస్తే ఆ విమర్శకుడు అసమగ్ర విమర్శకుడు అవుతాడు. పాండిత్యం, పరిశీలన, సహృదయత, విశ్లేషణ లాంటి ప్రాథమిక విమర్శ లక్షణాలేవీ లేకుండా కేవలం లేఖన చాతుర్యంతో రాసేవాళ్ళను అసత్య విమర్శకులు అంటారు.

సొదాగారిని ఆ కోవలో నేను ఎప్పుడూ ఊహించలేదు... ఊహించను కూడా. కానీ ఏ మూడ్‌లో వున్నారో. సొదాగారూ! కాస్త కళ్ళు తెరచి మూడ్‌లోకి రండి..

—ఫసరా

### ఆవేశం అనర్థం

నమస్కారాలతో సొదాగారికి...

27.12.96 నాటి ఆంధ్రజ్యోతి వీక్లీలో రీడర్స్ ఛాయిస్‌లో మీరు 'అంటరానోళ్ళ ఆత్మకథల' మీద అభియోగం మోపారు.

నేను అతి చిన్న పాఠకుడిని. ఇంకోలా చెప్పాలంటె రాబోయే కాలానికి కాబోయే అతిచిన్న రచయితని. నిజానికి సుధాకర్‌గారు వ్రాసింది సరైందే. మాండలికంలో ఊహలుంటాయా లేదా, ఆ ఊహల్లో కమ్మదనం వుంటుందా లేదా అన్నది మీరు పూర్తిగా నిర్ధారణ చేసుకుని సుధాకర్‌గారిని 'పూర్తిగా వ్రాయడం మానేయండి' అంటే మెచ్చుకోలుగా వుంటుంది. కానీ మీరు వెనుకా ముందూ ఆలోచించకుండా ఆవేశపడిపోయారు. నేను కూడా కొంత మంది మాండలికం మాట్లాడే దళితులను కలిశాను. వారి మాటల్లో ఎన్నో ఊహలుంటాయి. ఆ ఊహల్లో ఎంతో కమ్మదనం వుంటుంది. కాబట్టి వాలా వేలాదిమంది పాఠకులమంచి ఖండన ఉత్తరాలు రాకముందే మీరు ఏదో ఒకటి ఆలోచించడం మంచిది. ఎందుకంటే 'సున్నితమైన వ్యవహారంలో మొరటుతనాన్ని ప్రదర్శిస్తే దానికి కొన్ని మనసులు తట్టుకోలేవు.'

తప్పగా వుంటే క్షమాపణలతో

—పి.సురేష్‌కుమార్